

# ఎ స్టోరీ ఆఫ్ టెలిఫోన్ రోమియోస్

సాంరామమోహనరావు

ఇండికేటర్ డ్రాప్ అయింది.

ఆపరేటర్ జాక్‌లో ప్లగ్ ఇన్‌సర్ట్ చేసి "కె.జి." అంది. కె.జి. అంటే షార్ట్‌ఫాం. పుల్‌ఫాం ఈజ్ కింగ్ జార్జ్ హాస్పిటల్ అన్నమాట.

"గెట్ మి భావనగర్-బి" అవతలి వైపు ఓ పురుషకంఠం పలికింది

ఆపరేటర్ కనెక్ట్ చేసింది.

భావనగర్ బి నర్స్ ఫోనెత్తి "భావనగర్-బి ప్లీజ్" అని అంది.

"నమస్కారమండీ!" పురుష కంఠం.

"నమస్కారం. ఎవరు కావాలండీ?"

"బాగున్నారా?"

"బాగున్నాను. మీ కెవరు కావాలో చెప్పండి?"

"మీ రెవరు మాట్లాడుతున్నారు?"

"ప్రొబేషనర్ని"

"పేరేంటి?"

"నా పేరు మీ కనవసరం మీకెవరు కావాలో చెప్పండి. పిలుస్తాను."

"నా కెవరూ వద్దు. మీరే కావాలి. టెలిఫోన్లో మీ కంఠం ఎంత తియ్యగా వుందో తెలుసా! ఒక్కసారి మిమ్మల్ని చూస్తే నా జన్మ చరితార్థమౌతుంది."

"ఓహో. అదా సంగతి. నోరు మూసుకు ఫోను పెట్టేయండి" అంటూ నర్సు రకీమని ఫోను పెట్టేసింది.

పురుషకంఠం మళ్ళీ ఫోనుచేసింది.

ఇండికేటర్ డ్రాప్ అయింది

ప్లగ్ ఇన్సర్ట్ చేసి మళ్ళీ "కె.జి." అంది ఆపరేటర్.

ఆ పురుషకంఠం మళ్ళీ అదే వార్డు అడిగింది.

ఆపరేటర్ కనెక్ట్ చేసింది.

పురుషకంఠం మళ్ళీ నర్సును పేరడిగింది.

ఆమెకు చిరాకేసింది. పైకి తిడితే ఆ పురుషకంఠం తనమీద దాడిచేస్తుం దని మనసులోనే 'ఇడియట్' అని తిట్టుకుని మాట్లాడకుండా ఫోన్ పెట్టేసింది.

అదే సమయంలో—

మరో పురుషకంఠం మరో వార్డుకు ఫోన్ చేసింది ఆ నర్సు ఫోనెత్తింది

"బాగున్నారా?" పురుషకంఠం.

"మీ రెవరు?"

"మీ పరిచయాన్ని కాంక్షించే ఓ అబ్బాయిని"

"ఎందుకు మీరిలా వార్డులకు ఫోన్ చేసి మమ్మల్నేడిపిస్తారు? మీకూ అక్క చెల్లెళ్ళు లేరా?"

"వున్నారు. కాని, వాళ్ళు చాలా పతివ్రతలు" పురుషకంఠం గొప్పగా పలికింది.

'మా నర్సులమేనన్నమాట పతితలం' ఆమె మనసు బాధగా ఆక్రోశించింది. మౌనంగా ఫోన్ క్రేడిల్ చేసింది.

అదే సమయంలో—

మరో వార్డు

ఇంకో వార్డు

చెప్పలేనన్ని వార్డులు పురుష కంఠాలు తెల్లవార్లూ ఫోన్ చేస్తూనే వుంటాయి. నర్సులను ఏడిపిస్తూనే వుంటాయి

కె.జి.హెచ్. ఆపరేటర్ని వార్డులకు కనెక్షన్లు అడుగుతూ తెల్లార్లూ ఆమెను గజిబిజి పెడుతూనే వుంటాయి.

నర్సులకూ విసుగేస్తుంది. ఆప రేటర్కూ విసుగేస్తుంది. అందుకే

ప్రొఫెషనర్సు (నర్సెస్) ఆపరేటర్‌తో "ఎవరు ఫోన్‌చేసినా ఎవరు కావాలో అడిగి మరీ కనెక్ట్‌చెయ్యండి" అని చెప్పేస్తూంటారు.

ఆపరేటర్ అలాగే చేస్తుంది. వెంటనే పురుషకంఠాలకు కోపం వస్తుంది. ఆపరేటర్నే ఏడిపించడం ప్రారంభిస్తారు. ఆమె కాల్ అటెండ్ చేసి "కె.జి." అంటే "కె.జి." ఎంతండీ ?" అనడుగుతారు, కూరగాయల బేరంలా. లేకపోతే ఆమెనే పేరడుగుతారు. ఆమెనే ఏడిపించడం ప్రారంభిస్తారు. "మీరు మాకు వార్డులు కనెక్ట్‌చేస్తారా ? లేక పోతే మిమ్మల్నే ఏడిపించమంటారా ?" అని అడుగుతారు. ఫలితంగా ఆమెకు ఇష్టంలేకపోయినా కనెక్షన్స్ ఇవ్వడం పరిపాటి.

కొంతమంది నర్సులను "ముద్దిస్తారా?" అనడుగుతారు. మరి కొంతమంది "భోజనం పెడతారా ?" అనడుగుతారు. ఆ రోమియోల భాషలో "భోజనం" అంటే తమతోపాటు పాన్పుపై పవళించడం అన్నమాట ఎంత ఘోరం?

టెలిఫోన్ రోమియోలలో టెలిఫోన్ ఆపరేటర్లున్నారు. ఎలక్ట్రీషియన్లున్నారు. క్లర్కులున్నారు. వాచ్‌మెన్‌లున్నారు. ప్యూనులున్నారు—ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఆఫీసులోనూ ఒక్కో రోమియో వుంటాడు.

పగలనక రేయనక రోగులకు సేవ చేసే ఆ నర్సులంటే వీళ్ళకెంత అలుసు? సమాజంలో "నర్స్" వృత్తికి వున్న చెడ్డపేరు మరేవృత్తికీ లేదు. ఆఖరికి పడుపువృత్తికి కూడా అంత చెడ్డపేరు లేదు. "నర్స్" అంటే సమాజానికి ఏహ్యభావన.

నర్స్—ఆ వృత్తి ఎంత మంచిది రేయింబగళ్ళు ఒళ్ళు దాచుకోకుండా రోగులకు ఆమె ఎంత సేవచేస్తుందని అలా సేవ చేయడమే ఆమె పాప మేమో అందుకే ఆమె సమాజం దృష్టిలో చులకన కాను మరి ! సమాజం చాలా మంచిది. సత్ప్రవర్తన గలది ఏదీ లేనిది "నర్స్"కు మాత్రమే.


వాళ్ళు వేసుకునే తెల్లటి యూనిఫాంలను చూస్తే అందమైన తెల్లటి శాంతి పావురాలు దివినుండి భువికి దిగి వచ్చినట్లనిపిస్తుంది. ప్రతీ నర్స్ ముఖం లోనూ మదర్ థెరీసా తొంగిచూస్తుంది. ఫ్లారెన్స్ నైటింగేల్ సాక్షాత్కరిస్తుంది. అలాంటి దేవతలకు వాళ్ళెలా ఫోన్ చేయగలుగుతున్నారో ?

* * *

రాత్రి పన్నెండయింది. అమావాస్య చీకటి.

ఈశ్వరమ్మ గట్టిగా మూల్గుతోంది.

పోలయ్యకు, మిగతా బంధువర్గానికి ఏమీ పాలుపోక గుడిసెబయట అటూ ఇటూ పచార్లుచేస్తున్నారు.




మంత్రసాని బయటకు వచ్చింది.

"బిడ్డ కడుపులో అడ్డం తిరిగిపోనాది. నానెంత ప్రయత్నంచేసినా నాదం నేక పోయింది. ఎంటనే పెద్దాస్పత్రికి తీసక్ఖపొండి" అని చెప్పి వెళ్ళిపోయింది.

పోలయ్యకు, అతని బంధువర్గానికి తదుపరి కార్యక్రమం ఏమిటో, ఎలా చెయ్యాలో అర్ధంకాలేదు.

కొద్ది సెకనులపాటు అంతా శిలా ప్రతిమల్లా నిలిచిపోయారు.

పోలయ్య ఫ్లోర్ మిల్లులో కూలీ. పోలయ్య - పోలయ్య కొడుకు తొమ్మి దేళ్ళవాడు రంగయ్య. ఐదో క్లాసు చదువు తున్నాడు. రంగయ్య అంటే ఇంగ్లీషు మాస్టారు సుబ్బరామయ్యగారికి ఎంతో ఇష్టం. రంగయ్య చాలా బాగా చదువు తాడు. ప్రతీ క్లాసులోను రంగయ్యదే ప్రథమస్థానం. అందుకే రంగయ్యంటే సుబ్బరామయ్యగారికి ఎనలేని అభిమానం.

"పోలయ్యా! నీ కొడుకు రంగడికి మంచి తెలివితేటలున్నాయి. వృద్ధిలోకి వస్తాడు బాగా చదివించు" అనేవారు సుబ్బరామయ్యగారు.

"అది కెందుకు బాబయ్యా సదువు? ఐనా పూటకి గతిలేనోల్లం. అది నెలా పదివించగలం సెప్పండి" అనేవాడు పోలయ్య.

"ఐతే నేనే వాడిని బాగా చదివించు తాను" అనేవాడు సుబ్బరామయ్యగారు. రంగయ్యకు మాట్లాడే భాషలోకూడా యాస వచ్చేదికాదు. తెలుగు కాని, ఇంగ్లీషుకాని చాలా చక్కగా స్వచ్ఛంగా ఉచ్ఛరించేవాడు.

ఆ సమయంలో సుబ్బరామయ్యగారు

అక్కడే వున్నారు. ఆయనకు చాలా కోపం వచ్చింది. "ఇలాంటిదేదో జరుగుతుందనినీకు ముందేచెప్పాను పోలయ్యా! మల్లమ్మని వెంటనే పెద్దాసుపత్రిలో చేర్చమన్నాను. నువ్వు విన్నావు కాదు. ఇప్పుడు చూశావా ఏమైందో. అయినా కంగారు పడనవసరంలేదు. నువ్విక్కడే వుండు. నేను అంబులెన్సుకు ఫోన్‌చేసి రప్పిస్తాను" అంటూ సుబ్బరామయ్యగారు దగ్గర్లోనే వున్న టెలిఫోన్ బూత్‌కు పరుగుతీశారు. అంబులెన్స్‌కోసం కె. జి. హెచ్‌కు ఫోన్ చెయ్యడానికి.

సుబ్బరామయ్యగారు కె జి హెచ్ కు రింగ్‌చేశారు.

చాలాసేపు రింగయింది.

కాల్ కట్ అయింది.

మళ్ళీ రింగ్‌చేశారు

చాలాసేపు రింగయింది

మళ్ళీ కట్ అయింది.

మళ్ళీ మళ్ళీ రింగ్‌చేశారు.

మళ్ళీ మళ్ళీ కట్ అయింది

సుబ్బరామయ్యగారి మనసులో ఏదో ఆశ కె.జి.హెచ్ ఆపరేటర్ ఇప్పుడైనా అటెండ్‌కాదా అని ఆయన అలా ఆశతో ఓ గంటసేపటిదాకా అలా కె.జి.హెచ్ కు ఫోన్‌చేస్తూండిపోయారు.

చివరికి ఆయన ఆశ నశించిపోయింది. టాక్సీకోసం పరుగుతీశారు.

టాక్సీ సులభంగానే దొరికింది.

టాక్సీ పోలయ్య ఇంటిముందు ఆగగానే సుబ్బరామయ్యగారు నిరుత్తరులయ్యారు. పోలయ్య, రంగయ్య-వాళ్ళ బంధువులు ఆమె శవంమీద పడి హృదయవిదారకంగా విలపిస్తున్నారు. అప్పటికి ఐదు నిముషాల క్రితమే మల్లమ్మ ప్రాణాలు ఈశ్వరునిలో లీనమైపోయాయి

'గంటక్రితమే కె.జి.హెచ్. దొరికి వుంటే ఈపాటికి మల్లమ్మ బ్రతికి వుండేది' ఏడుస్తున్న తొమ్మిదేళ్ళ రంగయ్యను అక్కున చేర్చుకుని ఓదారుస్తూ బాధగా అనుకున్నారు సుబ్బరామయ్యగారు.

అప్రయత్నంగా ఆయన కనులనుండి రెండు కన్నీటి బిందువులు నేలరాలాయి

సుబ్బరామయ్యగారు అంబులెన్స్ కోసం ఫోన్‌చేసిన సమయంలో- అంతకు ముందు అర్ధగంటనుంచి ఏకధాటిగా టెలిఫోన్ రోమియోలు "నర్స్"లను ఏడిపించడంకోసం వార్డులకు కనెక్ట్ చెయ్యమని ఆపరేటర్ని ఏడిపిస్తూంటే ఆమె విసుగుచెంది, ఆ తరువాత వచ్చిన సుబ్బరామయ్యగారి కాల్స్‌ను ఆమె ఎటెండు చెయ్యకుండా డిస్కనెక్ట్ చేసేసిందని ఆయనకేం తెలుసు?

———